

న్యాయం చేయాలని కోరుతూ మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న మామిడిపల్లి రైతులు



బాలాపూర్ తహసీల్దార్ ఇందిరాదేవికి వినతిపత్రం అందజేస్తున్న మామిడిపల్లి రైతులు

కంచ రైతులకు వెల్లువెత్తిన మద్దతు

- 'నమస్తే' కథనం సంచలనం.. రైతుసంఘాల సంఘీభావం
- మాజీ మంత్రి సబితను కలిసి గోడు వెళ్లబోసుకున్న రైతులు
- రైతుల పోరాటానికి బీఆర్ఎస్ తరపున సహకరిస్తానని భరోసా

బడంగ్ పేట్, ఏప్రిల్ 15 : మామిడిపల్లి రైతుల వెత ఇప్పుడు చర్చనీయాంశమైంది. వారి గోడును వెలుగులోకి తెచ్చిన 'నమస్తే తెలంగాణ' కథనం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. మహేశ్వరం నియోజకవర్గంలో ఎవరి నోట విన్నా ఆ కథనం గురించి, మామిడిపల్లి రైతులకు జరుగుతున్న అన్యాయం గురించే చర్చించుకోవడం కనిపిస్తున్నది. దశాబ్దాలుగా బాధ పడుతున్న రైతులకు 'నమస్తే కథనం' ద్వారా అన్ని వర్గాల ప్రజల మద్దతు లభిస్తున్నది. పలు సంఘాల నాయకులు, మేధావులు, రైతు సంఘాలు తమకు మద్దతు తెలిపినట్టు బాధిత రైతులు తెలిపారు. రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండలం మామిడిపల్లిలోని సర్వేనంబర్ 99/1లోని భూములను ఉమ్మడి రాష్ట్రంలో సేకరించి 186 మంది రైతులకు పరిహారం ఇవ్వలేదు. దీనిపై రైతులు రెండు దశాబ్దాలకు పైగా న్యాయపోరాటం చేస్తున్నారు. ఇదే సమయంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఈ భూములను వేలం వేసేందుకు రంగం సిద్ధం చేసినట్టు తెలిసింది. ఈ నేపథ్యంలో రైతులు 'నమస్తే తెలంగాణ'ను ఆశ్రయించగా వారి గోడును మంగళవారం 'కంచ రైతు వెత.. కంచికి చేరని కథ!' శీర్షికన వెలుగులోకి తెచ్చింది. ఈ కథనాన్ని చూసిన అనేక మంది తమకు ఫోన్లు చేసి సంఘీభావం తెలిపారని రైతులు దశరథ, శ్రీరాములు, అరవిందర్‌రెడ్డి, వినయ్ యోగేంధర్‌రెడ్డి, అశోక్, శంకర్, సంఘం కృష్ణ, బాలయ్య, శ్రీను తదితరులు వెల్లడించారు.

రైతులతో కలెక్టర్‌ను కలుస్తం: సబిత

మామిడిపల్లి రైతులకు న్యాయం జరిగేలా చొరవ తీసుకుంటానని మాజీమంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. ఇంతకాలం రైతులకు నష్టపరిహారం ఇవ్వకుండా వారికి భూములను కూడా తిరిగి అప్పజెప్పకుండా తాత్సారం చేయడంపై మండిపడ్డారు. మంగళవారం మాజీ కార్పొరేటర్లు శివకుమార్, యాతం పవన్ యాదవ్ ఆధ్వర్యంలో రైతులు మాజీ మంత్రి సబితను కలిసి వినతి పత్రం అందించారు. ఎలాగైనా తమకు న్యాయం చేయాలని ఆమెకు మొరపెట్టుకున్నారు. రైతుల ఆవేదనను అర్థం చేసుకున్న ఆమె రైతులతో కలిసి రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు సమస్యను వివరిస్తానని చెప్పారు. సమస్య పరిష్కారమయ్యేవరకు రైతుల పక్షాన ఎక్కడిదాకైనా వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నట్టు చెప్పారు. రైతులకు బీఆర్ఎస్ తరపున అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. మార్కెట్ రేటు ప్రకారం రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని, లేదంటే రైతుల భూములు వారికే దక్కేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే రైతుల పక్షాన పోరాటం చేస్తామని హెచ్చరించారు.

న్యాయం జరిగేదాకా పోరాటం: రైతులు

తమకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని మామిడిపల్లి రైతులు దశరథ, బాలయ్య, బాలరాజు, కృష్ణ, అశోక్, శంకర్, యోగేందర్‌రెడ్డి, అరవింద్ రెడ్డి తదితరులు స్పష్టంచేశారు. తమ తాతలు, తండ్రులు ఈ భూమి కోసమే కొట్లాడి ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తంచేశారు. గురువారం రంగారెడ్డి కలెక్టర్, ఆర్డీవోను కలిసి వినతి పత్రాలు అందిస్తామని పేర్కొన్నారు. అయినా న్యాయం జరగకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

కలెక్టర్‌కు నివేదిక పంపిస్తా: తహసీల్దార్

తమ భూములు తమకే దక్కేలా చర్యలు తీసుకోవాలని మామిడిపల్లి రైతులు బాలాపూర్ తహసీల్దార్ ఇందిరా దేవికి వినతి పత్రం ఇచ్చారు. ఏండ్ల తరబడి తిరుగుతున్నా తమకు న్యాయం జరగడం లేదని వేడుకున్నారు. వినతిపత్రాన్ని పరిశీలించి సమస్యపై పైఅధికారులకు నివేదిక ఇస్తానని తహసీల్దార్ తెలిపారు.

భూముల తాకట్టు.. అంతా కనికట్టు!

కంచ గచ్చిబౌలి భూముల తనఖాలో అనేక ఉల్లంఘనలు • అడుగడుగునా వెక్కిరిస్తున్న సర్కారు విధానపర లోపాలు • టీజీఐఐసీకి హక్కులు రాకుండానే ప్రైవేట్ సంస్థకు తనఖా

- షెడ్యూల్ ప్రాపర్టీలో 400 ఎకరాలుగా చూపిన అధికారులు
- తాహసీల్దార్ ప్రమేయం లేకుండానే హక్కుల బదలాయింపు
- నాలా మార్పు చేయకుండా చదరపు గజాల్లో టైటిల్ డిపాజిట్
- జీవో 571 ప్రకారం రెవెన్యూ నుంచి టీజీఐఐసీకి భూ మార్పు
- నిషేధిత జాబితా నుంచి ఆ 400 ఎకరాల తొలగింపు ఏదీ?

హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, ఏప్రిల్ 15 (నమస్తే తెలంగాణ) : సామాన్యుడు ఒక్క నిబంధనను ఉల్లంఘించినా ప్రభుత్వ యంత్రాంగం విరుచుకుపడుతుంది! క్షణాల్లో అతడి ఆశల సౌధాన్ని నేలమట్టం చేస్తుంది! చివరికి అధికారులే బాధ్యులైనా శిక్ష సామాన్యుడికే విధిస్తుంది. ఏడాదిన్నరగా రాష్ట్రంలో ఇదే జరుగుతున్నది. ఫార్ములా-ఈ రేసులో ఒప్పందం ప్రకారమే ప్రభుత్వ అకౌంట్ నుంచి రూ.55 కోట్ల బదలాయింపు జరిగింది. ఆ మొత్తం తమకు చేరినట్టు సదరు సంస్థ అధికారికంగా ప్రకటించింది. కానీ ఈ ప్రక్రియలో విధానపరమైన లోపం ఉన్నదంటూ కాంగ్రెస్ సర్కారు ఏడాదిన్నరగా గాయిగాయి చేస్తున్నది. ఏసీబీ కేసు కూడా నమోదు చేసింది. సీఎం మొదలు మంత్రులు, కాంగ్రెస్ కార్యకర్త వరకు ఇందులో ఏదో అవినీతి జరిగిందనే రీతిలో ప్రజల్లో భ్రమ కల్పించే దుస్సాహసానికి ఒడిగట్టారు.

మరి.. 400 ఎకరాల కంచ గచ్చిబౌలి భూముల తాకట్టు విషయంలో జరిగిందేమిటి? హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన ఈ భూములు సాంకేతికంగా తమవేనంటూ ప్రభుత్వం తెలంగాణ పారిశ్రామిక మౌలిక వసతుల కల్పన సంస్థ (టీజీఐఐసీ) ద్వారా ఒక సంస్థకు హక్కులను బదలాయించింది. బాండ్ల ద్వారా రూ.10 వేల కోట్ల మొత్తాన్ని సేకరించింది. దాదాపు 9-10 నెలల పాటు సాగిన ఈ ప్రక్రియలో అడుగడుగునా ఉల్లంఘన జరిగింది. ప్రభుత్వమే గత ప్రభుత్వ ఉత్తర్వులను ఉల్లంఘించడం ఒకవంతైతే.. అసలు భూ హక్కులు పొందకుండానే టీజీఐఐసీ ప్రైవేటు సంస్థకు హక్కులను బదలాయించడం వంటి విధానపరమైన లోపాలు వెక్కిరిస్తున్నాయి. సామాన్యులు.. ప్రతిపక్షాల విషయంలో నీతులు వల్లించే కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు, ఈ విధానపరమైన లోపాలకు ఎవరిని బాధ్యులను చేస్తారు? ఎంతమందిపై కేసులు నమోదు చేస్తారు? అసలు ఎలాంటి విచారణకు ఆదేశించి లోపాలను ప్రజల ముందు ఉంచుతారు? వీటికి జవాబు చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నది. 400 ఎకరాల కంచ గచ్చిబౌలి భూములపై 'అంతా ఫీల్‌గుడ్' అని ప్రభుత్వం ఒక్క మాటలో తేల్చి చెప్తున్నా, రికార్డులు, జరిగిన ఒప్పందాలను లోతుగా పరిశీలిస్తే.. బాధ్యతాయుతమైన ప్రభుత్వమే ఎడాపెడా నిబంధనల ఉల్లంఘనకు పాల్పడినట్టు స్పష్టమవుతున్నది.

• విధానపరమైన లోపం-1



MEMORANDUM OF ENTRY RECORDING MORTGAGE BY DEPOSIT OF TITLE DEEDS

On 6th day of December, 2024 (hereinafter referred to as the "Date of Visit"), J. Nikhil Chakravarthi, IAAS Executive Director (hereinafter referred to / collectively referred to as the "Mortgagor's Representative") on behalf of TELANGANA STATE INDUSTRIAL INFRASTRUCTURE CORPORATION LIMITED, a company wholly owned by the Government of Telangana and established under the Companies Act, 2013, having CIN U99000TG2014SGC095514 and its registered office at 5-9-58/B, 6th Floor Parishrama Bhavan, Basheerbagh, Fateh Maidan, Hyderabad, Telangana, India – 500004 (hereinafter referred to / collectively referred to as "the Mortgagor" or "the Issuer" which expression shall, unless it be repugnant to the subject, context or meaning thereof, mean and include, its/their successors and permitted assigns

6.12.2024న టీజీఐఐసీ-బీకాన్ ట్రస్టీషిప్ లిమిటెడ్ మధ్య జరిగిన ఒప్పందం

జరిగిన విధానపర ప్రక్రియలివీ..

- 2024, జూన్ 26న కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాలను రెవెన్యూ నుంచి టీజీఐఐసీకి ఎకరా రూ.75 కోట్ల చొప్పున లెక్కగట్టి బదలాయించినట్టు ప్రభుత్వమే జీవో 54 జారీ చేసింది.
- 2024, జూలై 3న శేరిలింగంపల్లి తహసీల్దార్ నిర్వహించిన పంచనామా మేరకు టీజీఐఐసీ ఆ భూములను తన ఆధీనంలోకి తీసుకున్నది.
- 2024, జూన్ 29న జీవో 571 ప్రకారం రెవెన్యూ శాఖ నుంచి టీజీఐఐసీకి బదలాయిస్తున్నట్టు రంగారెడ్డి కలెక్టర్ శశాంక ప్రొసీడింగ్స్ జారీ చేశారు.
- 2024, సెప్టెంబర్ 28న ప్రభుత్వ మెమో ప్రకారం గతంలోని తన ప్రొసీడింగ్స్‌లో జీవో 571 ప్రకారం పేర్కొన్న 11వ పేరాగ్రాఫ్‌లోని 3, 4 షరతులను ఉపసంహరించుకుంటున్నట్టు కలెక్టర్ శశాంక మరో ప్రొసీడింగ్ జారీ చేశారు.
- 2024, అక్టోబర్ 18న ఈ భూములపై రుణం తీసుకునేందుకు అనుమతినిస్తూ ప్రభుత్వం జీవో 24 జారీ చేసింది.
- 2024, డిసెంబర్ 6న టీజీఐఐసీ 400 ఎకరాల భూ హక్కులను బీకాన్ ట్రస్టీషిప్ లిమిటెడ్‌కు బదలాయిస్తున్నట్టు (డిపాజిట్) ఒప్పందం కుదుర్చుకున్నది. ఇందులో టీజీఐఐసీ తరపున ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి ఉండగా, బీకాన్ ట్రస్టీషిప్ లిమిటెడ్ నుంచి బాలానగర్‌లో నివాసముంటున్న కే కార్తిక్ సంతకాలు చేశారు.

అసలు టీజీఐఐసీకి హక్కుల దఖలు ఎక్కడ?

ఇందులో అసలు టీజీఐఐసీకి రెవెన్యూ శాఖ నుంచి అధికారికంగా, నిబంధనల ప్రకారం హక్కులు ఎక్కడ దఖలయ్యాయి? అనేది కీలకమైన ప్రశ్న అని అధికారులే చెప్తున్నారు. తహసీల్దార్ పంచనామా ప్రకారం టీజీఐఐసీ 400 ఎకరాలను క్షేత్రస్థాయిలో తమ ఆధీనంలోకి తీసుకున్నది. కానీ 571 జీవో ప్రకారం రంగారెడ్డి కలెక్టర్ ప్రొసీడింగ్‌లో పొందుపరిచిన పలు నిబంధనలు ఇంకా అమలు కాలేదు. సాంకేతికంగా టీజీఐఐసీకి హక్కులు రానిదే బీకాన్ ట్రస్టీషిప్‌తో ఎలా ఒప్పందం చేసుకుంటారు? ఆ మేరకు మార్కెట్లో బాండ్ల ద్వారా నిధుల సమీకరణతో ఐసీఐసీఐ బ్యాంకులోని ఎస్క్రో అకౌంట్లోకి రూ.8 వేల కోట్ల పైచిలుకు మొత్తం ఎలా వస్తుంది? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

• విధానపరమైన లోపం-2



3. Now, through the reference 18th read above, the Government have permitted the District Collector, Rangareddy District (i) to withdraw the condition mentioned at Para (11) of this office proceedings dt:29.06.2024 i.e., "pending regular alienation and pending receipt of requisition in terms of G.O.Ms.No.571, dt:14.09.2012", and also (ii) for removing the subject land to an extent of Ac.400-00 gts of Government land in Sy.No.25 at Kancha Gachibowli Village, Serilingampally Mandal, Rangareddy District from the prohibition register kept under Section 22-A of Registration Act, 1908. Further directed the District Collector, Rangareddy District to take necessary further action in the matter.

4. Therefore, in view of the above and as per the permission accorded by the Government vide reference 18th read above, the condition mentioned at Para (11) i.e. "pending regular alienation and pending receipt of requisition in terms of G.O.Ms.No.571, dt:14.09.2012" is hereby withdrawn.

Collector& District Magistrate, Rangareddy District.

3.1.2025న కలెక్టర్ నారాయణరెడ్డి ఇచ్చిన ప్రొసీడింగులో కేవలం 571 జీవో ఉపసంహరించుకున్నట్టుగా పేర్కొన్న దృశ్యం. 22ఎ నుంచి తొలగిస్తున్నట్టుగా ప్రొసీడింగులో ఎక్కడా పొందుపరచని వైనం

నిషేధిత జాబితా నుంచి తొలగించారా?

ఎలాంటి హక్కులు టీజీఐఐసీకి దఖలు కాకుండానే.. నిషేధిత జాబితా నుంచి తొలగించకుండానే 2024, డిసెంబర్ 6న ఒప్పందం పూర్తయ్యింది. బాండ్ల ద్వారా ప్రభుత్వం నిధులు సమీకరించింది.

- 2025, జనవరి 2న సీసీఎల్ఏ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. అందులో 400 ఎకరాలకు సంబంధించి జీవో 54 ప్రకారం ఎకరా రూ.75 కోట్ల ధరతో రెవెన్యూ శాఖ నుంచి టీజీఐఐసీకి భూ బదలాయింపు ప్రక్రియలో స్టాంపు డ్యూటీ (రిజిస్ట్రేషన్ చార్జీలు) మినహాయిస్తున్నట్టుగా పేర్కొన్నారు. దీంతో పాటు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ అప్పటికే జారీ చేసిన ప్రొసీడింగ్స్‌లో పేర్కొన్న పలు నిబంధనలను ఉపసహరించుకోవాలని, ఈ భూములను నిషేధిత జాబితా (22-ఎ) నుంచి తొలగించాలని సూచించారు.
- 2025, జనవరి 3న రంగారెడ్డి కలెక్టర్‌గా ఉన్న నారాయణరెడ్డి గత కలెక్టర్ జారీ చేసిన ప్రొసీడింగ్స్‌లో రెండు నిబంధనలను గతంలో ఆయనే ఉపసంహరించుకున్నట్టు పేర్కొన్నారు. తాజా ప్రొసీడింగ్ ద్వారా జీవో 571 నిబంధనలు పూర్తిగా ఉపసంహరించారు.

భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించే అధికారం కలెక్టర్‌కే ఉంటుంది. కలెక్టర్ నారాయణరెడ్డి తన ప్రొసీడింగ్‌లో ఎక్కడా ఆ భూములను నిషేధిత జాబితా నుంచి తొలగిస్తున్నట్టు స్పష్టం చేయలేదు. స్టాంపు, రిజిస్ట్రేషన్ శాఖ ఐజీకి కూడా ఆ భూములను నిషేధిత జాబితా నుంచి తొలగిస్తున్నట్టు సమాచారం ఇవ్వాల్సి ఉంటుందని అధికారులు పేర్కొంటున్నారు. కానీ ఇది జరగలేదు.

• విధానపరమైన లోపం-3



THE SECOND SCHEDULE HEREINABOVE REFERRED TO

Description of the Said Property

All that piece and parcel of plot of approximately 400 (four hundred) acres of land located in Sy. No. 25 of Kancha Gachibowli Village, Serilingampally Mandal, Range Reddy District, Telangana in possession of the Issuer, as more particularly identified in Government Order bearing reference number G.O.Ms. No. 54 dated June 26, 2024 issued by the Revenue (Land Administration-II) Department of the Government of Telangana read with the Government Order bearing reference number G.O. Ms. No. 24 dated October 18, 2024, issued by the Industries and Commerce (IP & INF) Department of the Government of Telangana, the orders passed in the Proceedings of the Collector, Range Reddy District, bearing reference nos. Proceg. No. LC1 / 281/ 2024 dated June 29, 2024 and Procgs. No. LC1 / 281/ 2024 dated September 28, 2024 and the panchanama dated July 01, 2024, and shall include:

(i) all the structures constructed / to be constructed thereon, both present & future, together with all the development potential arising thereon (including additional development potential in the form of premium floor-space index (FSI), transferable development rights (TDRs), etc), both present and future.

[THE REMAINDER OF THIS PAGE HAS INTENTIONALLY BEEN LEFT BLANK]

డాక్యుమెంటులోని డిస్క్రిప్షన్ ఆఫ్ ది సెడ్ ప్రాపర్టీలో 400 ఎకరాలు అని పొందుపరిచిన దృశ్యం

Registration & Stamps Department
STATEMENT OF ENCUMBRANCE ON PROPERTY

ఈసీలో 19.36 లక్షల చదరపు గజాలు అని పేర్కొన్న దృశ్యం

ఇందులో ఏది నిజం?

టీజీఐఐసీ-బీకాన్ ట్రస్టీషిప్ లిమిటెడ్ మధ్య జరిగిన భూ హక్కు బదలాయింపు (డిపాజిట్ ఆఫ్ టైటిల్‌డీడ్స్) ఒప్పందాన్ని 2025, మార్చి 24న అధికారికంగా ముగించారు. ఈ మేరకు రంగారెడ్డి జాయింట్ సబ్ రిజిస్ట్రార్ డిపాజిట్ ఆఫ్ టైటిల్ డీడ్స్ ప్రక్రియను పూర్తి చేశారు.

- ఈ డాక్యుమెంట్‌లోని 'ఆస్తి వివరణ'(డిస్క్రిప్షన్ ఆఫ్‌ది సెడ్ ప్రాపర్టీ)లో రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాలు అని స్పష్టంగా పేర్కొన్నారు. సాధారణంగా మనం చేసుకునే రిజిస్ట్రేషన్లలో షెడ్యూల్ ఆఫ్ ప్రాపర్టీ ఎంత కీలకమో.. ఇందులో ఆస్తి వివరణ అనేది అంత కీలకం! అంటే భూ హక్కుల బదలాయింపులో 400 ఎకరాలని అధికారులే పేర్కొన్నారు.
- కానీ.. ఈ భూములకు సంబంధించిన ఈసీ (ఎన్‌కంబరెన్స్ సర్టిఫికెట్)ని పరిశీలించినప్పుడు డిపాజిట్ ఆఫ్ టైటిల్ డీడ్ అనేది చదరపు గజాల్లో జరిగినట్టుగా ఉన్నది. డాక్యుమెంట్ నంబరు 4119/2025 ప్రకారం కంచ గచ్చిబౌలిలోని '19.36 లక్షల చదరపు గజాల భూమి' అని పేర్కొన్నారు.

మరి.. ఇందులో ఏది నిజం? ఎకరాల్లో ఉన్నప్పుడు నిబంధనల ప్రకారం శేరిలింగంపల్లి తహసీల్దార్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాలి. డాక్యుమెంట్‌లో 400 ఎకరాలు అని ఉన్నప్పుడు ప్రక్రియ చదరపు గజాల్లో జరిగి, దాని ప్రకారమే చార్జీలు ఎలా చెల్లిస్తారు?

• విధానపరమైన లోపం-4



Registration & Stamps Department
STATEMENT OF ENCUMBRANCE ON PROPERTY

ఈసీలో రెసిడెన్షియల్ అని పేర్కొన్న దృశ్యం

సామాన్యుడికే నిబంధనలా?

సామాన్యుడు ఒక భూమిని ఎకరాల నుంచి చదరపు గజాల్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలంటే కచ్చితంగా నాలా అనుమతి తీసుకోవాలి. అదేవిధంగా నిబంధనల మేరకు భూ వినియోగ మార్పిడి (చేంజ్ ఆఫ్ ల్యాండ్ యూజ్-సీఎల్‌యూ) కూడా జరగాలి. ఇక్కడ ప్రభుత్వ శాఖ నుంచి మరో ప్రభుత్వ శాఖకు బదలాయింపు జరగలేదు. ప్రభుత్వ రంగ సంస్థ (కార్పొరేషన్)కు జరిగింది. అందుకే ప్రభుత్వం నిబంధనల ప్రకారం ఎకరాకు రూ.75 కోట్లు లెక్కగట్టి, రిజిస్ట్రేషన్ చార్జీలను కూడా మినహాయిస్తున్నట్టు ఉత్తర్వులు జారీ చేసింది.

- ఆ మేరకు 400 ఎకరాలను చదరపు గజాల్లోకి మార్చినప్పుడు కచ్చితంగా నాలా అనుమతి తీసుకోవాలి. అందులో నీటి వనరులు (చెరువులు, కుంటలు) ఉంటే వాటిని మినహాయించాలి. ఇక్కడ అందుకు సంబంధించిన చార్జీలు అనేది ముఖ్యం కాదు. విధానపరమైన ప్రక్రియలు చేపట్టారా? లేదా? అనేది ప్రధానమని రెవెన్యూ అధికారులు స్పష్టంచేస్తున్నారు. ఆ మేరకు శేరిలింగంపల్లి తహసీల్దార్ నుంచి నాలా అనుమతి తీసుకోనందున చదరపు గజాల్లో రంగారెడ్డి జాయింట్ సబ్ రిజిస్ట్రార్ డిపాజిట్ ఆఫ్ టైటిల్ డీడ్‌ను ఎలా చేస్తారు? అని పలువురు ప్రశ్నిస్తున్నారు.
- అదేవిధంగా 400 ఎకరాలకు సంబంధించిన ఈసీలో స్పష్టంగా భూమి 'నివాసయోగ్యం (రెసిడెన్షియల్)' అని ఉన్నది. వాస్తవానికి కంచ గచ్చిబౌలిలోని సర్వేనంబరు 25 కన్జర్వేషన్ జోన్‌లో ఉన్నదని తెలిసింది. ఆ మేరకు రెసిడెన్షియల్ జోన్‌లోకి మారుస్తూ భూ వినియోగ మార్పిడి-సీఎల్‌యూ జరగాలి. కానీ ఇక్కడా అదేమీ జరగలేదు.

• విధానపరమైన లోపం-5



(b). VC & MD, APIIC may allot upto (50) acres in Industrial Estates. Appeal shall lie with the Board of APIIC.

(c). Government may allot more than (50) acres based on the recommendations of a Secretaries Committee comprising of Principal Secretary to Govt., & CIP; Principal Secretary (Inf. & Inv.); Principal Secretary (Energy); Principal Secretary (IT & C) and Principal Secretary (Revenue).

50 ఎకరాల కంటే ఎక్కువ విస్తీర్ణాన్ని ఐఐసీకి ఇచ్చినప్పుడు ముఖ్య కార్యదర్శులతో కమిటీ వేయాలని జారీ అయిన జీవో 571

ప్రభుత్వ ఉత్తర్వులకే తిలోదకాలా?

కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత కీలకమైన జీవో 571కి పూర్తిగా తిలోదకాలిచ్చింది. పరిశ్రమల మౌలిక వసతుల కల్పన సంస్థ (ఐఐసీ)కు భూమిని కేటాయించే ప్రక్రియపై 2012లో కాంగ్రెస్ ప్రభుత్వమే జీవో 571, తేదీ 14.9.2012 జారీ చేసింది. అప్పటివరకు ఏపీఐఐసీకి భూ కేటాయింపు ప్రక్రియ అనేది లోపభూయిష్టంగా ఉన్నదంటూ కొత్త మార్గదర్శకాలతో సమగ్రంగా ఈ జీవోను ఇచ్చింది. కానీ కంచ గచ్చిబౌలి భూముల విషయంలో రేవంత్ ప్రభుత్వం ఆ జీవోను తుంగలో తొక్కింది. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక ఉన్న సమయంలో 29.6.2024, 28.9.2024 రెండు సమయాల్లో ఇచ్చిన ప్రొసీడింగ్స్‌లో జీవో 571 ప్రకారమే రెవెన్యూ శాఖ నుంచి టీజీఐఐసీకి 400 ఎకరాల బదలాయింపు జరుగుతుందని స్పష్టం చేశారు. జీవో 571లో ఐఐసీకి 50 ఎకరాల కంటే ఎక్కువ భూమిని కేటాయిస్తే ఏ నిబంధనలు పాటించాలనేది సమగ్రంగా పేర్కొన్నారు.

- తొలుత టీజీఐఐసీ 400 ఎకరాలను ఏ రంగానికి ఎలా వినియోగిస్తుంది? దాని ద్వారా రానున్న 20 ఏండ్లలో పారిశ్రామికంగా ఎలా అభివృద్ధి చెందుతుంది? అనే అంశాలపై డీపీఆర్ రూపొందించాలి.
- ప్రధానంగా 50 ఎకరాల కంటే ఎక్కువ విస్తీర్ణాన్ని ఐఐసీకి కేటాయించే సమయంలో ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి, ఐటీ శాఖ ముఖ్య కార్యదర్శి, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శితో సెక్రటరీస్ కమిటీని ఏర్పాటు చేసి.. ఆ కమిటీ సిఫార్సు మేరకు భూ కేటాయింపు చేపట్టాలి.

కానీ కంచ గచ్చిబౌలి అంశంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆ నిబంధనలను అమలు చేయలేదు. పైగా కలెక్టర్ శశాంక ఇచ్చిన ప్రొసీడింగ్స్‌లో వాటిని పొందుపరచగా.. కలెక్టర్ నారాయణరెడ్డి ఇచ్చిన ప్రొసీడింగ్స్‌లో జీవో 571ని పూర్తిగా ఉపసంహరించుకోవడం గమనార్హం. ఆ భూములను రెవెన్యూ శాఖ నుంచి టీజీఐఐసీకి కేటాయించేందుకుగాను 2024, జూన్ 19న ఒకేరోజు టీజీఐఐసీ జోనల్ కమిషనర్ రెండు లేఖలు, టీజీఐఐసీ వీసీ, ఎండీ రెండు లేఖలు రాయడం.. ప్రభుత్వం వెంటనే మెమో ద్వారా కలెక్టర్‌ను ప్రొసీడింగ్ ఇచ్చేందుకు ఆదేశించడం.. అదేరోజు శేరిలింగంపల్లి తహసీల్దార్ కూడా నివేదిక పంపడం జరిగిపోయాయి. వీటి ఆధారంగా ఎకరా రూ.75 కోట్లుగా నిర్ధారిస్తూ ప్రభుత్వం భూ బదలాయింపుపై వారం రోజుల్లోనే జీవో 54ను కూడా జారీ చేసింది.

• విధానపరమైన లోపం-6

ఒకే భూమికి 8 రకాల ధరలా?

కంచ గచ్చిబౌలి భూముల ధరను ఏకంగా 8 రకాలుగా నిర్ణయించడం విడ్డూరంగా ఉన్నది.

- కలెక్టర్ శశాంక ఇచ్చిన ప్రొసీడింగ్స్‌లో 4 రకాల ధరలను పొందుపరిచారు. స్టాంపు, రిజిస్ట్రేషన్ శాఖ ప్రకారం చదరపు గజానికి రూ.26,700 ఉన్నదని, మార్కెట్ విలువ చదరపు గజం రూ.లక్ష అని పేర్కొన్నారు.
- స్టాంపు, రిజిస్ట్రేషన్ ధరలనే ఆధారంగా తీసుకుంటే ఎకరా ధర రూ.12, 92,28,000, ఇలా 400 ఎకరాలకు రూ.5,169.12 కోట్లు (డిపాజిట్ ఆఫ్ టైటిల్‌డీడ్‌లో ఇదే ధరను అనుసరించారు)
- రెవెన్యూ అధికారుల విచారణలో బయట చదరపు గజం లక్ష చొప్పున ఎకరా రూ.48.40 కోట్లు. 400 ఎకరాలకు రూ.19,360 కోట్లు.
- టీజీఐఐసీ అధికారుల ప్రతిపాదన మేరకు ప్రభుత్వం ఎకరా రూ.75 కోట్లుగా స్పష్టం చేసింది. 400 ఎకరాలకు రూ.30 వేల కోట్లు.
- ప్రభుత్వం నియమించిన పరిశ్రరావు పన్సే-రావు అసోసియేట్స్ అనే వాల్యుయేషన్ సంస్థ విచారణలో ఎకరా రూ.50-55 కోట్లుగా తేలింది. తుదకు ఎకరా ధరను రూ.52 కోట్లుగా సూచించారు. అంటే 400 ఎకరాలకు రూ.20,800 కోట్లు.
- ఇదే సంస్థ ఆ భూముల వాస్తవ విలువ ఎకరా రూ.41.60 కోట్లు ఉంటుందని, 400 ఎకరాలకు రూ.16,640 కోట్లు వస్తాయని చెప్పింది.

• విధానపరమైన లోపం-7

ఒక కలెక్టర్ ఇచ్చిన ప్రొసీడింగ్స్ ఇంకో కలెక్టర్‌తో ఉపసంహరణా?

- కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాలను రెవెన్యూ నుంచి టీజీఐఐసీకి బదలాయించడంలో రంగారెడ్డి కలెక్టర్ శశాంక కీలక ప్రొసీడింగ్స్ ఇచ్చారు. 2024, జూన్ 29న ఇచ్చిన ప్రొసీడింగ్‌లో జీవో 571 ప్రకారం బదలాయింపు జరగాలని పేర్కొన్నారు.
- మరో మూడు నెలలకే అంటే 2024, సెప్టెంబర్ 28న ప్రభుత్వ మెమో ఆధారంగా అందులో 2 షరతులను ఉపసంహరించుకుంటున్నట్టు మరో ప్రొసీడింగ్ జారీ చేశారు. దాని ప్రకారం.. 400 ఎకరాల భూమిని టీజీఐఐసీ స్వాధీనం చేసుకున్న ఏడాదిలో నిర్దేశించిన ప్రకారం వినియోగించాలి. అదేవిధంగా టీజీఐఐసీకి భూమి దఖలు పడే వరకు 400 ఎకరాలు రెవెన్యూ శాఖ ఆధీనంలోనే ఉంటాయి. ఈ రెండు షరతులను ఉపసంహరించుకున్నారు.
- మరో నెలకే శశాంక బదిలీ అయ్యారు. రంగారెడ్డి కలెక్టర్‌గా సీ నారాయణరెడ్డి 2024, అక్టోబర్ 29న బాధ్యతలు స్వీకరించారు. 571జీవో ప్రకారం గతంలో శశాంక ఇచ్చిన ప్రొసీడింగ్‌లోని అన్ని షరతులను ఉపసంహరించుకుంటున్నట్టు 2025, జనవరి 3న ప్రొసీడింగ్స్ జారీ చేశారు. దీని ప్రకారం టీజీఐఐసీ ముందుగా 400 ఎకరాల సరిహద్దులను గుర్తించి, ప్రహరీ నిర్మించాలి.. ఈ భూములను నిర్దేశించిన రంగానికే వినియోగించాలి. ఇందులో ఏమైనా ఉల్లంఘనలు జరిగితే 400 ఎకరాల భూమి ఎలాంటి నోటీసులు లేకుండానే రెవెన్యూ శాఖకు తిరిగి వస్తుందనే షరతులను కూడా ఉపసంహరించుకున్నారు. ఈ నేపథ్యంలో షరతుల ఉపసంహరణలో తర్జనభర్జనలు జరిగాయా? అందులో భాగంగానే కలెక్టర్ బదిలీ జరిగిందా? అనే సందేహాలూ లేకపోలేదు.

లోకం పోకడ

మర్యాదగా మంత్రి పదవులిస్తావా? ఢిల్లీలో డ్రాప్ చేస్తావా?

నేడు సుప్రీంకోర్టులో కంచ భూములపై విచారణ

హైదరాబాద్, ఏప్రిల్ 15 (నమస్తేతెలంగాణ): కంచ గచ్చిబౌలి భూముల అంశంపై బుధవారం సుప్రీంకో